యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

యోగాసనాలు వేస్తున్న సాధకులు

యోగాపై అవగాహన కల్పిస్తున్న యోగా సాధకులు

సూర్యాపేటటౌన్, జూన్ 15: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తియాదవ్, యోగా గురువు చాడ పాపిరెడ్డి అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఉన్నత యోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ముందస్తు 11వ అంతర్జాతీయ యోగా సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మానసిక, శ్వాసకు సంబంధించి చాలా మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ప్రతి ఒక్కరు యోగా నేర్చుకోవాలని సూచించారు. అలాగే వ్యాయామం, యోగా చేయడంతో కండరాలు కదలిక వచ్చేసి శ్వాస సంబంధిత ఇబ్బందులు లేకుండా రక్త ప్రసరణ జరుగుతుందన్నారు. అనంతరం యోగా సాధకులు ఆసనాలు, లాఫింగ్, ఆనంద తాండవంతో సూర్య నమస్కారాలు, యోగా చేశారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు నిర్మల్‌కుమార్, ఆయుర్వేదిక్ ఆయుష్ అధికారి రాంప్రసాద్, సంత్ నిరంకార్ సంస్థ అధ్యక్షురాలు కడారి సరళ, బాస్కరచారి, సుదర్శన్‌రెడ్డి, సుధాకర్, శేఖర్, కేవిఆర్, మల్లారెడ్డి, గోరంట్ల శ్రీనివాస్, మమత, కళ్యాణి, జ్యోతి, మంజుల, పద్మ, సుజాత, శ్రీదేవి, దివ్య, ఉమా, రజిత, బాణాల శ్రీనివాస్, వెంకటరెడ్డి, మురళికృష్ణ, ధనలక్ష్మి, అనిత, కవిత, కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎడమ కాల్వ లిఫ్ట్ ఆపరేటర్లను కొనసాగించాలి

మాట్లాడుతున్న బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, జూన్ 15: గత 28 ఏళ్లుగా ఎడమ కాల్వ లిఫ్టులలో పనిచేస్తున్న పాత లిఫ్ట్ సిబ్బందిని కొనసాగించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడమ కాల్వ లిఫ్టులలో పని చేస్తున్న పాత సిబ్బందిని తొలగించి, కొత్త వారిని నియమించడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆరోపించారు. 28ఏళ్లుగా పని చేసిన వారిని తొలగించడం అన్యాయమన్నారు. వెంటనే వారిని వీధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కామళ్ల శ్రీనివాస్, వీరభద్రచారి, వెంకన్న, వెంకటేష్, వెంకటరెడ్డి, రాములు, కనకయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'రైతు భరోసా'కు దరఖాస్తు చేసుకోవాలి

చింతలపాలెం, జూన్ 15: మండలంలోని అర్హులైన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శశాంక్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. జూన్ 5 నాటికి పట్టా పాస్ బుక్ పొందిన రైతులు ఖచ్చితంగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అయితే గతంలో రైతు భరోసాలో నమోదైన రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతు భరోసా దరఖాస్తు కోసం అప్లికేషన్ ఫారంతో పాటు పట్టా పాస్ బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, జిరాక్స్‌లను జత చేసి స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారికి ఇవ్వాలన్నారు. అయితే ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తు గడువు విదించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

తుంగతుర్తి, జూన్ 15: మండల పరిధిలోని గానుగబండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పంజాల సోమయ్య ఇటీవల తాటిచెట్టు మీద నుంచి జారి కింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఆయనను హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ఇవాళ ఉదయం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి, మండల గౌడ సంఘం ద్వారా బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సాయిలుగౌడ్, మాజీ ఎంపీపీ కవితరాములుగౌడ్, సుధాకర్, దుర్గయ్య, మల్లయ్య, జేలందర్, వీరన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రోత్సాహ బహుమతి

సన్మానిస్తున్న ఉద్యోగ కమిటీ సభ్యులు

పెన్‌పహాడ్, జూన్ 15: మండల పరిధిలోని దూపాడ్ గ్రామానికి చెందిన బొల్లెపల్లి నిఖిల ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చింది. దీంతో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బోయిళ్ల అరవింద్ శ్యామల దంపతులు రూ.10వేల నగదు ప్రోత్సాహ బహుమతిని అందజేశారు. అనంతరం నిఖిల, దాత దంపతులను ఉద్యోగుల కమిటీ సన్మానించింది.

ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్ పంపిణీ

సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, జూన్ 15: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వాసవీ వనితా క్లబ్‌లు సేవలు అగ్ర భాగాన ఉన్నాయని వాసవీ క్లబ్ ఐఈసీ ఆఫీసర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ కొనియాడారు. డానటూ డెస్క్ కార్యక్రమం పేరుతో నేరేడుచర్ల వాసవీ, క్లబ్బులు చేపట్టిన సేవా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రశంసించారు. అనంతరం స్థానిక శివాలయంలో గోసేవకై గురుకు స్తంభం, రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసేందుకు రెండు సిమెంట్ బెంచీలు, ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్ అందజేశారు. ఈ కార్యక్రమాలలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లయ్య, రీజియన్ చైర్మన్ సతీష్, జోన్ చైర్మన్ లక్ష్మి నరసింహారావు, డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జిలు శ్రీనివాసరావు, లక్ష్మణ్, వాసంతి, శ్రీలత కోటేశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

నాయకుల పరామర్శ

బియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు

నేరేడుచర్ల, జూన్ 15: స్థానిక మున్సిపాలిటీ పరిధిలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన కొమ్మగాని రాములు, మల్లి కంటి గోపయ్య, ఆవుల కృష్ణయ్య కుటుంబ సభ్యులను ఆదివారం బీజేపీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు 25 కేజీల బియ్యం పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని కోరారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, జిల్లా నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఆఫీస్ ఇన్‌చార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా

ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడలో నిర్వహించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ, జూన్ 15: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలని ఎమ్మెల్యే పద్మావతి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మంత్రి ఉత్తమ్‌తో పాటు తనకు ఆర్యవైశ్య సంఘాలతో విడదీయని అనుబంధం ఉందని ఆత్మీయ భావాన్ని వ్యక్తం చేశారు. త్వరలో ఆర్యవైశ్య భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను మహాసభ జిల్లా సభ్యులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహకారం అందిస్తామన్నారు.

ట్రస్ట్ సేవలు అభినందనీయం

కోదాడ రూరల్, జూన్15: స్థానిక నియోజవర్గ ప్రజల కోసం కత్రం చారిటబుల్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఈ మేరకు స్థానిక పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలోని మేకల అభినవ్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్ రెడి కుమారుడి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందించేందుకు నూతనంగా మొబైల్ మినీ ఆస్పత్రి వ్యానును ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వెంకటరత్నంబాబు, సీతయ్య, సత్యబాబు, సుబ్బారావు, ఎంఈఓ సలీంషరీఫ్, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ ఉమ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కల్నల్ సంతోష్‌బాబు త్యాగం వెలకట్టలేనిది

కల్నల్ సంతోష్‌బాబు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ నరసింహ, కల్నల్ కుటుంబ సభ్యులు

సూర్యాపేట టౌన్, జూన్ 15: కల్నల్ సంతోష్‌బాబు సేవలు వెలకట్టలేనివని సూర్యాపేట ఎస్పీ నరసింహ అన్నారు. సంతోష్‌బాబు 5వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఆర్మీ జవాన్‌గా విరోచితంగా పోరాడి దేశ రక్షణలో అసువులు బాసారని, ఆయన త్యాగం మరువలేనిదన్నారు. ఆయన లేని లోటు కుటుంబానికి బాధగానే ఉంటుందని దేశవ్యాప్తంగా కల్నల్ సంతోష్‌బాబు త్యాగాన్ని గుర్తించి నివాళులర్పించడం, స్మరించుకోవడం ఆ కుటుంబానికి ఓదార్పునిస్తుందన్నారు. సంతోష్‌బాబును ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణలో పౌరులు భాగస్వాములు కావాలన్నారు. యువత దేశానికి భవిష్యత్తు అని, నేడు వారు చెడువ్యసనాలతో నిర్వీర్యం అవుతున్నారని పేర్కొన్నారు. యువత కల్నల్ సంతోష్‌బాబు త్యాగాన్ని, ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కల్నల్ సతీమణి సంతోషి, తల్లిదండ్రులు బిక్కుమల్ల ఉపేందర్ మంజుల, కుటుంబసభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మిలా మహదేవ్, కల్నల్ సుంకర శ్రీనివాస్ రావు, ఆర్య వైశ్య నాయకులు కెక్కిరేణి శ్రీనివాస్, చల్లా లక్ష్మీకాంత్, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, నరేంద్రుని విద్యాసాగర్, రాచర్ల కమలాకర్, మంచాల రంగయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, ఆర్మీ అధికారులు, ఆర్మీ జవాన్ల సంక్షేమ సంఘం, ఎన్‌సీసీ విద్యార్థులు, పౌరులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

'ఆపరేషన్ కగార్' హత్యకాండను ఆపాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఇప్టూ, ఏఐకేఎంఎస్ నాయకులు

ఆత్మకూర్.ఎస్, జూన్ 15: ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగిస్తున్న హత్యకాండను ఆపాలని ఇప్టూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలన్నారు. ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో జరిగే ధర్నాకు ప్రజలు, మేధావులు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఏడాదికి పైగా చనిపోయిన 540మందిలో మూడోవంతు ఆదివాసులే ఉన్నారన్నారు. వేలాది సాయుధ బలగాలతో చుట్టుముట్టి 31మందిని మట్టు పెట్టినట్లుగా ప్రకటించారని అన్నారు. అలాగే చనిపోయిన మావోయిస్టుల మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు శ్రీను, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నాగయ్య, దశరత, వీరయ్య, అంజయ్య, గాంధీ,వెంకన్న, ఎల్లయ్య, రాజు, మల్లమ్మ, శ్రీను తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడ రూరల్, జూన్ 15: పట్టణ పరిధిలోని కోమరబండలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రూరల్ ఏఈ సైదా ఆదివారం తెలిపారు. పలు కాలనీల్లో విద్యుత్ తీగలకు చెట్టు కొమ్మలు అడ్డుగా ఉండడంతో వాటిని తొలగింపు ప్రక్రియ ఉందన్నారు. కావున పరిశ్రమల యాజమాన్యం, గృహ వినియోగదారులు సహకరించాలన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం

వార్షికోత్సవ వేడుకల్లో తండా వాసులు

మఠంపల్లి, జూన్ 15: మండల పరిధిలోని కామంచికుంట తండాలో బొడ్రాయి, ధ్వజ స్తంభం 6వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సహస్ర ఘటాభిషేకం, క్షీరాభిషేకం, పాలాభిషేకం, నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే మహిళలు బోనాలను ఊరేగింపుగా సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు నాగేశ్వరరావు కుమారుడు చాంపా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుక్క, సైదా, గోవిందు, నాగు, రవి, ఉదయ్, సైదులు, గోపి, సక్క తదితరులున్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మేళ్లచెర్వు, జూన్ 15: అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పట్టెపు సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కార్మికులకు పనికి తగిన వేతనం చెల్లించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్యులు జీవించే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, సైదులు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రసీదు ఇవ్వలేదని ఆరోపణ

చిలుకూరు, జూన్15: హుజూర్‌నగర్ అటవీ శాఖ రేంజ్ అధికారి, సిబ్బంది తమతో డబ్బులు తీసుకొని రసీదులు ఇవ్వలేదని కర్ర వ్యాపారి ఇంజుమూరి బ్రహ్మం ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. బేతవోలు రోడ్డులో గతేడాది మామిడి తోటలో చెట్ల కర్రను లారీలో లోడ్ చేస్తుండగా అనుమతులు లేవని అటవీ శాఖ అధికారులు లారీలను తీసుకెళ్లారన్నారు. ఆ తర్వాత లారీలకు చలానా కోసం రూ.1.75లక్షలు చెల్లించాలని చెప్పగా.. నగదు రూపంలో కొంత డబ్బులు, ఫోన్ పే ద్వారా మిగతా డబ్బులు చెల్లించామన్నాడు. అయితే కేవలం రూ.40 వేలకు మాత్రమే చలానా తీశారని మిగిలిన డబ్బులను అక్రమంగా తీసుకున్నారని ఆవేదన చెందాడు. అటవీ శాఖ రేంజ్ అధికారి ఆనంద్‌రెడ్డి, సెక్షన్ అధికారి మేడి గోవర్ధన్, బీట్ అధికారి నరసింహలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆత్మకూర్.ఎస్, జూన్ 15: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మధు(35) ఈ నెల 8న బైక్‌పై నెమ్మికల్ నుంచి వస్తుండగా ఓ కారు అదుపు తప్పి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో మధుకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు భార్యతో పాటు కుమారుడు ఉన్నారు.

'ఉపాధి' చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

నూతనకల్, జూన్ 15: బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారులకు చేపట్టిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రను వేగవంతం చేస్తుందని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాటాడుతూ.. ఉపాధిహామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 200 రోజుల పని దినాలకు రూ.600 కల్పించాలని కోరారు. గత రెండు నెలల నుంచి ఉపాధిహామీ కూలీల బిల్లులు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో సైదులు, లింగయ్య, రాములు, ఏకస్వామి, నారాయణ, సూరయ్య పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు

నూతన కమిటీతో ప్రమాణం చేయిస్తున్న ఏపూరి రాజు

కోదాడ రూరల్, జూన్15: వచ్చే నెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఎమ్మార్పీఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి, ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు కోరారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా సోమపంగు గాంధీ, ప్రధాన కార్యదర్శిగా పులి తిరపతిబాబు, సభ్యులుగా కర్ల విజయరావు, సూరవరపు వంశీ, సోమపంగు శ్రీకాంత్, పులి ప్రవీణ్, కార్యదర్శులుగా పులి నాగశేఖర్, మహేష్, జీవన్, నూకపంగు లాజర్, నామవరపు రమేష్, పిడమర్తి బాబులను ఎన్నుకున్నారు.

మహా కవికి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న పూర్వ విద్యార్థి మిత్ర మండలి సభ్యులు

సూర్యాపేటటౌన్, జూన్ 15: జిల్లా కేంద్రంలోని రాంనగర్ పోస్టాపీసు చౌరస్తాలో మహా కవి శ్రీశ్రీ వర్ధంతిని సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర మండలి అధ్యక్షుడు నల్లకుంట్ల అయోధ్య మహా కవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు ముందస్తుగా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో చనిపోయిన బాధిత కుటుంబసభ్యులకు భారీగా ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మల్లికార్జున్, చంద్రమౌళి, ఇందిర, జనార్దన్, మధు, భగవాన్, కన్నా యాదవ్, దువకాంత్, విజయ్, సన్నీ, విక్రమ్, నాగభూషణం, నర్సిరెడ్డి, దుర్గయ్య పాల్గొన్నారు.

ప్రకటనలకే పరిమితమైన పథకాలు: సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్

గరిడేపల్లి, జూన్ 15: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిన నేటికీ ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్‌లు ప్రకటనలకే పరిమితమయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని కీతవారిగూడెంలో సుందరి భిక్షమయ్య భవన్‌లో తుమ్మల సైదులు అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటికీ పెన్షన్‌లు, ఇందిరమ్మ ఇండ్ల ఊసేలేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సోమయ్య, కలమ్మ, భిక్షం, శ్రీనివాస్, అర్జున్, సైదులు, సైదిరెడ్డి, భిక్షం తదితరులున్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

చింతలపాలెం, జూన్ 15: ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగిసున్న హత్యకాండను వెంటనే నిలిపివేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉస్తేల సృజన కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మహా ధర్నా వాల్ పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ రెడ్డి, రవి, మంగయ్య, వీరబాబు, జియాలుద్దీన్, మైమావతి, శ్రీనివాసరావు, రామారావు, రామయ్య, కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

నేడు రైతులకు అవగాహన సదస్సు

మఠంపల్లి, జూన్ 15: ఈనెల 16న సోమవారం మఠంపల్లి, వర్దాపురం రైతువేదికలలో రైతులకు వ్యవసాయ పంటల సాగు, సలహాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ తెలిపారు.

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 'రైతు నేస్తం'

నాగారం, జూన్ 15: మండల పరిధిలోని వర్ధమానుకోట, ఫణిగిరి గ్రామాల్లోని రైతు వేదికలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేరెడుచర్లలో..

నేరెడుచర్ల, జూన్ 15: మండలంలోని కల్లూరు, చిల్లేపల్లి రైతు వేదికలలో నేడు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి జావేద్ ఆదివారం తెలిపారు.

జాన్‌పహాడ్‌లో

పాలకవీడు, జూన్15: మండలంలోని జాన్‌పహాడ్‌లో ఉన్న రైతు వేదికలో నేడు రైతు అవగాహన సదస్సు ఉంటుందని మండల వ్యవసాయ అధికారి కల్యాణచక్రవర్తి ఆదివారం తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా కాన్ఫరెన్స్‌లో మాట్లాడనున్నారు.

పేకాట స్థావరంపై దాడి

గరిడేపల్లి, జూన్ 15: పేకాట స్థావరంపై దాడి చేసి పది మందిని పట్టుకున్న సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కట్టవారిగూడెం గ్రామానికి చెందిన శ్రీకాంత్, కొండలు, గోపీచంద్, వినయ్, గాంధీ, భాస్కర్, సురేష్, సైదా, గోపి, వెంకన్న, శివాజి, రాజు, మహబూబ్ అలీ, వెంకటయ్యలు పేకాట ఆడుతుండగా పట్టుకోగా.. మరో ముగ్గురు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. వీరి నుంచి రూ.4,250నగదు, 7 సెల్‌ఫోన్‌లు,7 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

తరలిన ఆర్యవైశ్యులు

గరిడేపల్లి, జూన్ 15: కోదాడ పట్టణంలో జరిగిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మండలం నుంచి పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు తరలివెళ్లారు. మ